3.8.2000

...ంగ నిర్వహించున్నట్లు ... పాటించారు.

3001, 2966, 2716, 2716, 3011, 2182, 2989,

## 23న ఢిల్లీలో 'ప్రజానాయకుడు-ప్రకాశం' నాటక ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 2 (న్యూస్‌టుడే): ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఈ నెల 23వ తేదీన న్యూఢిల్లీలోని శ్రీరాం సెంటర్ థియేటరులో 'ప్రజానాయకుడు-ప్రకాశం' అనే నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు రసరంజని నాటకసంస్థ అధ్యక్షుడు, డి.జి.పి. హెచ్.జె.దొర తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతికశాఖ, దక్షిణ ప్రాంతీయ సాంస్కృతిక కేంద్రం సహకారంతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లోక్‌సభ స్పీకరు జి.ఎం.సి.బాలయోగి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొంటారని చెప్పారు. రచయిత ఎం.నాగభూషణశర్మ ఈ నాటకంలో ప్రకాశం పంతులు జీవన శైలి, రాజకీయ ఔన్నత్యాలను గొప్పగా మలిచారని పేర్కొన్నారు. ఆ మహా నాయకుని ఖ్యాతిని ఇనుమడింపజేయటానికే ఈ కార్యక్రమం చేపట్టినట్లు దొర వెల్లడించారు. ఆగస్టు 11, 12, 13 తేదీల్లో నాటకాన్ని ఏలూరు, విజయవాడ, గుంటూరులలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ఆతర్వాత హైదరాబాద్, చెన్నైలలోకూడా ప్రదర్శిస్తామని తెలిపారు. 65మంది కళాకారులు పాల్గొనే ఈ భారీ నాటకం 15 సీన్లతో ఉంటుందని పేర్కొన్నారు. నాటకంలో సగభాగం ప్రకాశం వ్యక్తిగత జీవితానికి, మిగతా సగం రాజకీయ జీవితానికి సంబంధించి ఉంటుందని తెలిపారు. ఈ నాటకాన్ని రాష్ట్రంలోని అన్నిప్రాంతాల్లో ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తున్నామని రసరంజని ఉపాధ్యక్షుడు కె.వి.రమణ పేర్కొన్నారు.

**బాలల నాటకోత్సవానికి కోఆర్డినేటర్‌గా 'రసరంజని'**

వచ్చే ఏడాది జనవరి 18, 19 తేదీల్లో జరిగే బాలల నాటకోత్సవంలో జర్మనీ సాంస్కృతిక బృంద సమన్వయ బాధ్యతలను 'రసరంజని' సంస్థకు నేషనల్ డ్రామా స్కూల్ అప్పగించిందని ఆసంస్థ కార్యదర్శి జి.రామమూర్తి తెలిపారు. 'ఎ ఫ్రెండ్ ఫర్ వోల్టర్ ది లయర్' అనే నాటకాన్ని ఈ సందర్భంగా ప్రదర్శించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాదిలో కొత్తగా మరో మూడు నాటకాలను నిర్మించనున్నట్లు వివరించారు. వీటిలో గిరీష్ కర్నాడ్ రచించిన 'అగ్నివర్ష' కూడా ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సహకారంతో రసరంజని ఆధ్వర్యంలో నేషనల్ డ్రామా స్కూల్‌లోని రిపర్టరీ విభాగానికి చెందిన ప్రముఖ దర్శకులతో భారతీయ థియేటర్ ఆర్ట్‌లో నూతన పోకడలపై నవంబరులో ఆరురోజుల పాటు హిందీ నాటకోత్సవాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం**

రసరంజని స్కూల్ ఆఫ్ యాక్టింగ్‌లో శిక్షణ పొందేందుకు ఆసక్తిగల అభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రామమూర్తి తెలిపారు. వచ్చే అక్టోబరులో ప్రారంభమయ్యే ఈ కోర్సులో లైటింగ్, మేకప్, ప్రాపర్టీ మేకింగ్, నేటివ్ మార్షల్ ఆర్ట్స్, థియేటరు మ్యూజిక్, స్టేజ్ క్రాఫ్ట్, సీనిక్ డిజైన్‌లలో శిక్షణనిస్తామని పేర్కొన్నారు. తెలుగ చదవటం, రాయటం, మాట్లాడటం వచ్చి 16 నుంచి 30 సంవత్సరాల మధ్యవయస్కులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మహిళా అభ్యర్థులకు నెలకు రూ. 150 అలవెన్సుగా చెల్లిస్తామన్నారు. ఈ నెల 31వ తేదీలోగా అభ్యర్థులు రసరంజని, 20, భాస్కర అపార్ట్‌మెంట్స్, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500 082 అనే చిరునామాకు దరఖాస్తులను పంపుకోవాలని సూచించారు.




'స్మృత్యంజలి' ప్రక...
ఇవ్వడం ...
రీటా డివిజన్, ఈనాడు కాంప్లె...
Ph : 3318181


## 'ఆంధ్రకేసరి' జీవితంపై నేడే నాటక ప్రదర్శన

విజయవాడ, ఆగస్టు 11 (న్యూస్‌టుడే): ఆంధ్రరాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు జీవిత చరిత్రలోని ముఖ్యఘట్టాల ఆధారంగా రూపొందించిన "ప్రజానాయకులు" నాటకాన్ని శనివారం సాయంత్రం 6.30 గంటలకు స్థానిక తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రదర్శిస్తున్నారు. హైదరాబాదుకు చెందిన "రసరంజని సంస్థ" సభ్యులు ఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు. టిక్కెట్లు కొని నాటకాలు చూసే రోజు కోసం గత ఏడేళ్ళుగా కృషిచేస్తున్న రసరంజని సంస్థకు రాష్ట్ర డి.జి.పి. హెచ్.జె. దొర అధ్యక్షునిగాను, ప్రముఖ నటుడు జె.వి. సోమయాజులు కార్యదర్శిగాను వ్యవహరిస్తున్నారు. ప్రకాశం రచించిన 'నా జీవితయాత్ర' ఆధారంగా మొదలి నాగభూషణశర్మ రచించిన ఈ నాటకంలో ప్రఖ్యాత నటుడు చాట్ల శ్రీరాములు ప్రకాశం పాత్రను పోషిస్తుండగా, మరో 50 మంది నటీనటులు పాల్గొంటున్నారు. ఎల్లా వెంకటేశ్వరరావు సంగీతం సమకూర్చిన ఈ నాటకంలో ఆనాటి ఉద్యమ గీతాలతోపాటు, దేశభక్తిగీతాలు, పద్యాలు ఉంటాయి. ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు 129వ జన్మదినోత్సవ సందర్భంగా విజయవాడతోపాటు పరిసర ప్రాంతాలలో ఈ నాటకాన్ని ప్రదర్శిస్తున్నారు


476327
...న
...ప్పు తీసుకొని ఎన్ని పర్యా...
...ది. 30/8/2000 సాయం...
...లచినవారు 1000/- లు
...క బ్యాంకు పని వేళలలో
బంగారం గ్రా॥లలో
30.5
...యవాడ-8
201
134
సం. × × ×
బ్రాంచ్ మేనేజరు
పటమట శాఖ


ఈనాడు 12.8.2000

# Play to mark Andhra Kesari's anniversary

FROM OUR BUREAU

**Hyderabad Aug 2:** The magnum opus *Prajanayakudu Prakasam* would be staged on August 23 in Delhi to mark the 129th birth anniversary of Andhra Kesari Prakasam Pantulu.

The event is being organised by a cultural organisation Rasa Ranjani in collaboration with the State Department of Culture and the Tanjavur-based South Zone Cultural Centre.

The play will also be staged in Chennai, Hyderabad, Guntur, Vijayawada, Eluru, Rajamundri and Visakhapatnam between August and September.

"The play is a tribute to the great son of Andhra Pradesh," the organisers of Rasa Ranjani told media persons on Wednesday.

President of Rasa Ranjani and Director General of Police H J Dora said that the cultural group is making efforts to sustain and promote Telugu theatre.

The cultural group is trying to provide wholesome quality plays with a social purpose,

The plays would be able to create awareness about deep-rooted social maladies.

D.C ...